వచ్చేసింది.. వర్చువల్ ట్రెండ్!

అకడమిక్ అధ్యయనానికీ, ఉద్యోగానికీ మధ్య వంతెనలాంటిది ఇంటర్న్‌షిప్. కాళ్లు అరిగేట్లు కంపెనీల చుట్టూ తిరిగి ఏదో ఇంటర్న్‌షిప్ దక్కిందే చాలనుకుని పూర్తిచేసే కాలం మారుతోంది. ఉన్న ఊరి నుంచి కదలకుండా అనుకున్న రంగంలో ఆన్‌లైన్‌లో దేశ, విదేశాల్లో వర్చువల్ ఇంటర్న్‌షిప్‌లు చేసే ట్రెండ్ వచ్చేసింది. ప్రస్తుతం వీటి స్థితి ఎలా ఉంది? ఏయే రంగాలు, ఏయే నగరాలు ఈ ఇంటర్న్‌లను ఆహ్వానిస్తున్నాయి? తదితర తాజా ధోరణులను తెలుసుకుందాం.

ఇంటర్న్‌షిప్ పాశ్చాత్య భావనే అయినప్పటికీ గత రెండు దశాబ్దాలుగా భారతీయ విద్యార్థులూ, సంస్థలూ దీన్ని అక్కున చేర్చుకున్నాయి. ఉద్యోగ యోగ్యత లేమి, నైపుణ్యాల కొరతతో అభ్యర్థులు సతమతమవుతున్న పరిస్థితుల్లో.. కళాశాల నుంచి విద్యార్థులు బయటకు రాకముందే ఇంటర్న్‌షిప్పులు ఆరోగ్యకరమైన పని అనుభవాన్ని కల్పిస్తున్నాయి. ప్రయోగాత్మక పరిష్కారాలుగా నిలుస్తున్నాయి. ఇంటర్న్‌షిప్పుల వేదిక ఇంటర్న్‌శాల వరకే చూసినా 2016-17 సంవత్సరానికి వీటికి దరఖాస్తు చేసేవారి సంఖ్య 35%కు పెరిగింది. మన విద్యార్థులూ, గ్రాడ్యుయేట్లకు వీటిపై పెరుగుతున్న వైతన్యానికి ఇది నిదర్శనం.

వర్చువల్ ఇంటర్న్‌షిప్‌ల పెరుగుదల

కొద్ది సంవత్సరాల క్రితం 'వర్క్ ఫ్రం హోం', 'వర్చువల్ అవకాశాలు' వంటి పదాలు అంతగా ప్రాముఖ్యం పొందలేదు. దేశవ్యాప్తంగా ఇవి నెమ్మదిగా ప్రాచుర్యం పొందాయి. గత ఏడాది 24,000కు పైగా వర్చువల్ ఇంటర్న్‌షిప్‌లు నమోదు కావడమే ఇందుకు ఉదాహరణ. ఆఫీస్ ఇంటర్న్‌షిప్‌ల కంటే వర్చువల్ ఇంటర్న్‌షిప్‌లకే మూడు రెట్లు ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. వివిధ ప్రొఫైళ్లకు రిక్రూటర్లు కూడా వర్చువల్ ఇంటర్న్‌లను పరిగణనలోకి తీసుకోవాల్సిందేనని సంకేతమిది. అంతేకాకుండా చదువుతోపాటు ఇంటర్న్‌షిప్ చేయాలనుకునే విద్యార్థులకు ఈ వర్చువల్ ఇంటర్న్‌షిప్‌లు మార్గం సుగమం చేస్తాయి.

ప్రతిభావంతులను ఎంపిక చేసుకోవాలనుకునే రిక్రూటర్లకు వేసవి (మే, జూన్), శీతాకాలం (డిసెంబరు) సరైన సీజన్లు. ఇంటర్న్‌షిప్‌లను అధిక సంఖ్యలో ఆశిస్తున్నవారు ఎక్కువగా దిల్లీ-ఎన్‌సీఆర్, మహారాష్ట్ర, కర్ణాటకల నుంచే ఉన్నారు.

సర్వేష్ అగర్వాల్, సీఈఓ, ఇంటర్న్‌శాల

హాట్ సిటీలివే..!

మొత్తం 36% ఇంటర్న్‌షిప్ అవకాశాలతో దిల్లీ ముందంజలో ఉంది. స్టార్టప్‌లే కాదు.. పార్లమెంటేరియన్స్, ప్రముఖ సంస్థల ప్రతినిధులూ, పరిశ్రమల ప్రముఖులూ ఇక్కడ ఇంటర్న్‌లను ఎంపిక చేసుకుంటున్నారు. తరువాతి స్థానాల్లో ముంబయి, బెంగళూరు ఉన్నాయి. వీటి తర్వాత పుణె, హైదరాబాద్, చెన్నై, కోల్‌కతాలు ఎక్కువ స్థాయిలో ఇంటర్న్‌షిప్‌లను అందిస్తున్నాయి. మన దేశంలో టయర్-1 నగరాలు ఎక్కువ సంఖ్యలో అవకాశాలను అందిస్తున్నాయి. వేసవికాల ఇంటర్న్‌షిప్‌లు చేయాలనుకునేవారు వైవిధ్యభరితమైన ఇంటర్న్‌షిప్‌లకు ఈ నగరాల్లో ప్రయత్నించవచ్చు.

మరికొన్ని గణాంకాలు..

ఇంటర్న్‌షిప్‌లకు ఇచ్చే సరాసరి స్టైపెండ్ రూ. 7500. అంతేకాకుండా ఈ వేదిక ద్వారా వచ్చే 46% ఇంటర్న్‌షిప్‌లు పీపీఓ లేదా ప్రీ ప్లేస్‌మెంట్ ఆఫర్‌లే. గ్రాడ్యుయేషన్ పూర్తిచేసుకుని, తమ కెరియర్‌ను ప్రారంభించాలనుకునేవారికి ఇది ఉత్తేజపరిచే విషయం. ఎందుకంటే.. వారి ఇంటర్న్‌షిప్ ఫుల్ టైం జాబ్‌గా మారే అవకాశం ఉంటుంది.

సేల్స్ అండ్ మార్కెటింగ్ ఇంటర్న్స్‌కు గిరాకీ



ఇంటర్న్‌లను ఆహ్వానిస్తున్నవాటిలో 85% స్టార్ట్‌అప్‌లు, చిన్న, మధ్య తరహా సంస్థలే. ఇంటర్న్‌లను తీసుకుంటున్న అత్యుత్తమ రంగాల కోసం పరిశీలిస్తే.. 14% ప్రధాన రిక్రూటర్లు ఈ-కామర్స్ రంగానికి చెందినవారు ఉన్నారు. మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, ఐఐటీలు, ఐఐఎంలు, ఎఫ్ఎంసీజీ వంటి అకడమిక్ సంస్థలు తరువాతి ప్రధాన రంగాలు.

వర్చువల్... విజయవంతం ఇలా!

అసైన్‌మెంట్లు, ఇంటర్వ్యూ పూర్తిచేశాక మొత్తానికి మిమ్మల్ని వర్చువల్ ఇంటర్న్‌గా ఎంపిక చేశారు. ఇంటర్న్‌షిప్ ఎప్పుడు ప్రారంభమవుతుందా అని ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు. అయితే మీరు ఆన్‌లైన్‌లో పనిచేస్తున్నపుడు కొన్ని కీలకమైన అంశాలను దృష్టిలో ఉంచుకోవాలి. వర్చువల్ ఇంటర్న్‌గా ఇది మీకు మొదటి అనుభవం కాబట్టి, అది విజయవంతమవడానికి ఈ కింది చిట్కాలను పాటించండి.

మొదటిదే కీలకం

మెంటార్‌తో మంచి భావవ్యక్తీకరణ నైపుణ్యాలను ఏర్పరచుకోండి. స్టైపెండ్, పని గంటలు, రోజువారీ షెడ్యూల్‌కు సంబంధించిన సందేహాలన్నింటినీ నివృత్తి చేసుకోండి. మీ పరీక్షలు, సెమిస్టర్ బ్రేక్‌లు, మీరు పాల్గొంటున్న కాలేజ్ ఫెస్ట్‌ల సమాచారాన్ని ముందుగానే మీ మెంటార్‌కు తెలియజేయండి. ఫలితంగా ఆయన సమగ్ర పని ప్రణాళికను మీకు అందించే అవకాశం ఉంటుంది.

స్కైప్, గూగుల్ డాక్స్, డ్రాప్‌బాక్స్ మొదలైన టూల్స్ గురించి తెలుసుకోండి. వీటిని మీ ఇంటర్న్‌షిప్‌లో ఎక్కువ శాతం ఉపయోగించే అవకాశముంది. ఇక్కడ కమ్యూనికేషన్‌కు ప్రాథమిక మాధ్యమం ఈ-మెయిల్ అవుతుంది కాబట్టి, దాన్ని ప్రభావవంతంగా ఎలా రాయాలో నేర్చుకోవడమూ తప్పనిసరే.

నిరంతర ఫీడ్‌బ్యాక్

వర్చువల్ ఇంటర్న్‌షిప్‌లో మార్గదర్శకత్వం, మెంటరింగ్ పరిమిత స్థాయిలోనే లభిస్తుంది. కానీ ఇంటర్న్‌షిప్ సమయంలో మీ వృత్తిగత అభివృద్ధికి అవరోధం కలగకుండా చూసుకోండి. ఈ-మెయిల్ ద్వారా మీ మెంటార్‌కి రోజువారీ అప్‌డేట్లను పంపుతూ, తరచూ ఫీడ్‌బ్యాక్ తీసుకోండి. అయితే మెంటార్‌కు ఎన్నో పనులుంటాయి కాబట్టి, వెంటనే ఫీడ్‌బ్యాక్ ఇవ్వలేకపోవచ్చు. కాబట్టి ఓపికతో ఉండాలి.

బృంద సమావేశాల్లో క్రియాశీలంగా..

వర్చువల్ ఇంటర్న్‌షిప్‌లు సాధారణంగా పని ప్రదేశానికి దూరంగా జరుగుతాయి. దీంతో సాధారణంగా సంస్థ పని వాతావరణం గురించిన పరిజ్ఞానం పొందే అవకాశాలు చాలా తక్కువ. కాబట్టి బృందంతో పని చేయాల్సిన అవకాశం (వర్చువల్/ వాస్తవికం) ఎప్పుడు వచ్చినా క్రియాశీలంగా పనిచేయండి. తద్వారా వారిపై తమదైన ముద్ర వేయండి. ఆవిధంగా మానవ సహ సంబంధాలను మెరుగుపరచుకోవడంతోపాటు మీ నెట్‌వర్కునూ బలోపేతం చేసుకున్నవారు అవుతారు.

చొరవ చూపండి

చెప్పిన పని వరకూ చేస్తూ, ప్రతి కొత్త విషయానికి సంబంధించి మెంటార్ నుంచి వచ్చే సూచనల కోసం ఎదురుచూస్తూ ఉంటే.. నేర్చుకునేది పరిమితమే. అదే కొద్దిగా చొరవ చూపి ఒక అడుగు ముందుకు వేస్తే చెరిగిపోని ముద్ర వేయగలుగుతారు. ఉదాహరణకు- మిమ్మల్ని సంస్థ బ్లాగుకు వ్యాసాలు రాయడానికి నియమించుకున్నారనుకుందాం. ఇలస్ట్రేటర్‌ను ఉపయోగించి పర్ఫనలైజ్డ్ కవర్ ఇమేజెస్ తయారు చేయడం, సంబంధిత సోషల్ మీడియా క్యాంపెయిన్‌లను సూచించడం లాంటివి చేయవచ్చు. అలాగే మీ సంస్థ వెబ్‌సైట్‌లో లేని కొన్ని అంశాలను మెంటార్‌కు సూచించవచ్చు.

గడువుకు ముందుగా

వర్చువల్ వాతావరణంలో తరచుగా మీ పనిని పరీక్షించేవారెవరూ ఉండరు కాబట్టి గడువులోగా పని పూర్తిచేయడం కొంచెం కష్టమైన పని. కానీ మీరు స్వీయ నిబద్ధత, ప్రేరణతో ఉండాలి. మీ రోజువారీ పనులు, ముఖ్యమైన తేదీలు, అసైన్‌మెంట్ల వివరాలతో సొంత క్యాలెండర్ తయారు చేసుకుంటే మంచిది. ఇది వర్చువల్ ఇంటర్న్‌షిప్పే అయినప్పటికీ వీలైనంత ఉన్నతంగా పని చేయడానికి ప్రయత్నించండి.

కొంత ప్రణాళిక, ప్రయత్నంతో వర్చువల్ ఇంటర్న్‌షిప్ మీ కెరియర్‌ను ఉన్నతంగా నిలుపగలదు. మీ పనితీరు అత్యుత్తమంగా ఉంటే ఇంటర్న్‌షిప్‌ను మీ వేసవి/ శీతాకాల సెలవుల్లో లేదా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్నాక ఆఫీస్ ఉద్యోగంగా మార్చుకునే అవకాశమూ దక్కుతుంది.

రిక్రూటర్లు ఏం చూస్తున్నారు?

గత ఏడాది 47% ఇంటర్న్‌షిప్‌లు మేనేజ్‌మెంట్ రంగానికి చెందినవే. మేనేజ్‌మెంట్ రంగంలో కెరియర్‌ను నిర్మించుకోవాలనుకునే వారికిది సంతోషించదగ్గ విషయం. రిక్రూటర్లు మార్కెటింగ్ అండ్ సేల్స్, హ్యూమన్ రిసోర్సెస్, ఫైనాన్స్, ఆపరేషన్స్ ప్రొఫైళ్లకు చెందినవారిని ఎంచుకుంటున్నారు. గ్రాడ్యుయేట్ విద్యార్థులు బి-స్కూళ్లలో చేరడానికి ముందే ఇంటర్న్‌షిప్‌ను చేయొచ్చు. ఒక్కోసారి ఈ మేనేజ్‌మెంట్ ఇంటర్న్‌షిప్‌తోనే ఉద్యోగంలోనూ చేరొచ్చు.

అలాగని ఇంజినీరింగ్ విద్యార్థులకేమీ తక్కువ అవకాశాలు లేవు. 22% ఇంటర్న్‌షిప్ అవకాశాలతో ఇంజినీరింగ్ విభాగం రెండో స్థానంలో ఉంది. రిక్రూటర్లు ఎంపిక చేసుకుంటున్న టాప్ ప్రొఫైళ్లలో వెబ్ డెవలప్‌మెంట్, మొబైల్ అప్ డెవలప్‌మెంట్, గేమ్ డెవలప్‌మెంట్, ఎలక్ట్రానిక్స్ ఉన్నాయి. మొత్తం 19% ఇంటర్న్‌షిప్ అవకాశాలతో మీడియా రంగం తరువాతి స్థానంలో ఉంది. కంటెంట్ రైటింగ్, బ్లాగింగ్, జర్నలిజం, వీడియో మేకింగ్, ఎడిటింగ్ విభాగాలకు చెందినవారిని ఎంపిక చేస్తున్నాయి. సంస్థలు ఎంపిక చేస్తున్న తరువాతి పెద్ద కేటగిరీ డిజైన్. దీనిలో గ్రాఫిక్ డిజైన్, యానిమేషన్, యూఐ/యూఎక్స్ ప్రొఫైళ్లూ ఉన్నాయి.

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

ఐడీబీఐ బ్యాంకులో ఎగ్జిక్యూటివ్ పోస్టులు

ఒప్పంద ప్రాతిపదికన 760 ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీ కోసం ఐడీబీఐ బ్యాంకు దరఖాస్తులు కోరుతోంది. **అర్హత:** 60% మార్కులతో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత.

IDBI BANK

వయసు: 01.01.2018 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: ఆన్‌లైన్ పరీక్ష, మెడికల్ టెస్ట్, ద్రువపత్రాల పరిశీలన ఆధారంగా.

దరఖాస్తు: ఆన్‌లైన్. **చివరితేది:** 28.02.2018. **వెబ్‌సైట్:** www.idbi.com

ఐవోసీఎల్ సదరన్ రీజియన్‌లో ట్రేడ్ అప్రెంటీస్‌లు

ఇండియన్ఆయిల్

ఖాళీలు: 350 (తెలంగాణ- 42, ఆంధ్రప్రదేశ్- 44)

విభాగాలు: ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్ మెకానిక్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, మెషినిస్ట్, అకౌంటెంట్. **అర్హత:** మెట్రిక్యులేషన్, సంబంధిత ట్రేడులో ఐటీఐ, ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. **వయసు:** 18 నుంచి 24 ఏళ్ల మధ్య. **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా. **దరఖాస్తు:** ఆన్‌లైన్.

చివరితేది: 19.02.2018.

వెబ్‌సైట్: https://www.iocl.com/

వాక్ ఇన్ ఇంటర్వ్యూ

సీఐఎంఎఫ్ఆర్‌లో ప్రాజెక్ట్ అసిస్టెంట్లు

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైనింగ్ అండ్ ఫ్యూయల్ రిసెర్చ్ కింది పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.

ప్రాజెక్ట్ అసిస్టెంట్ (లెవల్-1, 2): 111 పోస్టులు **అర్హత:** డిగ్రీ, పీజీ లేదా డిప్లొమా/ బీటెక్ ఉత్తీర్ణత. **ఎంపిక:** ఇంటర్వ్యూ ఆధారంగా. **వాక్ ఇన్ ఇంటర్వ్యూ:** ఫిబ్రవరి 13, 14, 17, 19, 20 తేదీల్లో. **వేదిక:** సీఐఎంఎఫ్ఆర్, దిగ్వాది క్యాంపస్, ధన్‌బాద్, ఝార్ఖండ్.

వెబ్‌సైట్: http://www.cimfr.nic.in/

పీజేటీఎస్‌ఏ యూనివర్సిటీ

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఒప్పంద ప్రాతిపదిక రెండు టీచింగ్ అసోసియేట్ పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.

అర్హత: సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ లేదా ఎంటెక్ **వయసు:** 35 ఏళ్లు మించకూడదు. **వాక్ ఇన్ ఇంటర్వ్యూ తేది:** 14.02.2018.

వేదిక: కాలేజ్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజినీరింగ్, కంది, సంగారెడ్డి.

వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ప్రవేశాలు

ఎయిమ్స్ ఎంబీబీఎస్ ప్రవేశ పరీక్ష-2018

దేశవ్యాప్తంగా ఉన్న ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)ల్లో ఎంబీబీఎస్ కోర్సుకు నిర్వహించే ప్రవేశ పరీక్ష ప్రకటన విడుదలైంది.

అర్హత: ఇంగ్లిష్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ సబ్జెక్టులతో ఇంటర్ 60 శాతం (ఎస్సీ, ఎస్టీలకు 50%) మార్కులతో ఉత్తీర్ణులైనవారు, ప్రస్తుతం ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. **దరఖాస్తు:** ఆన్‌లైన్.

చివరితేది: 05.03.2018.

కంప్యూటర్ ఆధారిత ప్రవేశపరీక్ష తేదీలు: మే 26, 27.

వెబ్‌సైట్: www.aiimsexams.org

ట్రిపుల్ఐటీ-హైదరాబాద్‌లో యూజీ ప్రోగ్రామ్స్

ఎంపిక: జేఈఈ, డీఎస్ఎస్ఏ, యూజీఈఈ, ఎస్ఎస్ఏ మోడ్ ద్వారా.

దరఖాస్తు: ఆన్‌లైన్. **యూజీఈఈ, ఎస్ఎస్ఏ మోడ్‌లలో దరఖాస్తు చివరితేది:** 15.03.2018. **పరీక్ష తేది:** 18.04.2018.

దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: డీఎస్ఎస్ఏ మోడ్‌లో మార్చి మొదటివారం; జేఈఈ మోడ్‌లో ఏప్రిల్ మొదటివారం.

వెబ్‌సైట్: www.iiit.ac.in

పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం www.eenadupratibha.net చూడవచ్చు.

ఆర్కిటెక్చర్‌లో అవకాశాలేమిటి?

■ బీఎస్‌సీ (ఎంపీసీ) పూర్తిచేశాను. ఆర్కిటెక్చర్‌పై ఆసక్తి ఉంది. నాకున్న అవకాశాలేంటి? ప్రవేశ పరీక్షలు, అందించే కళాశాలలు, ఫీజు వివరాలను తెలియజేయగలరు. - **ఎన్. సాయితేజ,** సిద్ధిపేట

జ: ఆర్కిటెక్చర్ చదవాలనుకునేవారు 10+2లో మేథ్స్, ఫిజిక్స్ అభ్యసించి ఉండాలి. నేషనల్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఆర్కిటెక్చర్ (ఎన్ఏటీఏ) వారు నిర్వహించే ప్రవేశపరీక్ష ద్వారా బి.ఆర్క్‌లో ప్రవేశాన్ని పొందవచ్చు. ఎలాగూ మీరు డిగ్రీ పూర్తిచేశారు కాబట్టి, ఒకసారి ఆలోచించుకుని అడుగు వేయడం శ్రేయస్కరం. బి.ఆర్క్ కోర్సుకు అయిదేళ్ల వ్యవధి. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఐఐటీ రూర్కీ, ఎన్ఐటీ తిరుచ్చి వంటి ప్రసిద్ధ విద్యాసంస్థలు ఈ కోర్సును అందిస్తున్నాయి. సంబంధిత విద్యాలయాన్ని బట్టి కోర్సు ఫీజులో మార్పు ఉంటుంది.

గ్రాఫిక్స్, యానిమేషన్‌పై ఆసక్తి

■ పదో తరగతి చదువుతున్నాను. వీఎఫ్ఎక్స్, గ్రాఫిక్స్, యానిమేషన్‌పై ఆసక్తి. ఇంటర్, ఆపై ఏ కోర్సులు ఎంచుకోవడం మేలు? - **ఎన్. ధ్రువ సాధ్విక్**

జ: యానిమేషన్ రంగంలో చేరాలనుకునేవారికి కంప్యూటర్ పరిజ్ఞానం, వైవిధ్యంగా ఆలోచించే ధోరణి, సృజనాత్మకత వంటి ప్రధాన నైపుణ్యాలుండాలి. మల్టీమీడియా రంగం అభివృద్ధి చెందడంతో యానిమేషన్, వీఎఫ్ఎక్స్, గ్రాఫిక్స్ నిపుణులకు గిరాకీ ఏర్పడింది. ఈ రంగంలో గేమింగ్, డిజైన్, వీఎఫ్ఎక్స్, 3డి యానిమేషన్, మిక్సింగ్, ఎడిటింగ్, డిజైనింగ్ విజువల్ ఆర్ట్స్ వంటి వివిధ విభాగాలు ఉన్నాయి. విద్యార్థి తన ఆసక్తినిబట్టి కోర్సును/ రంగాన్ని ఎంచుకోవాలి.

10+2లో పెయింటింగ్ అండ్ ఆర్ట్స్‌ను ఒక ఐచ్ఛికంగా ఎంచుకోవడం మంచిది. మాయా అకాడమీ ఆఫ్ అడ్వాన్స్‌డ్ సినిమాటిక్స్ (ఎంఏఏసీ), ఎరెనా అకాడమీ, షాఫ్ట్ యానిమేషన్ వంటి ప్రైవేటు సంస్థలు ఈ రంగంలో శిక్షణను అందిస్తున్నాయి.

ఒకే పరీక్షతో బ్యాంక్ ఉద్యోగం

మూడు సబ్జెక్టులు.. దాదాపు మూడు నెలల సమయం.. ఒకే రాత పరీక్ష. సాధారణ డిగ్రీ అర్హతతో బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగంలో చేరిపోవచ్చు. మౌలికాంశాలను అర్థం చేసుకొని స్థాయుల వారీగా ప్రశ్నలను సాధన చేస్తే విజయాన్ని దక్కించుకోవడం వీలవుతుందంటున్నారు నిపుణులు.



భారత ప్రభుత్వ రంగ సంస్థ ఐడీబీఐ (ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) బ్యాంక్ లిమిటెడ్ 760 ఎగ్జిక్యూటివ్ పోస్టుల కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. ముందుగా 3 సంవత్సరాలపాటు కాంట్రాక్ట్ పద్ధతిలో నియమిస్తారు. ఈ కాలంలో అభ్యర్థులు చూపే ప్రతిభ ఆధారంగా వారిని అసిస్టెంట్ మేనేజర్‌లుగా శాశ్వత ప్రాతిపదికన తీసుకునే అవకాశం ఉంది. కాంట్రాక్ట్ కాలంలో మొదటి సంవత్సరం నెలకు రూ. 17,000 చొప్పున, రెండో సంవత్సరం రూ. 18,500 చొప్పున, మూడో సంవత్సరం రూ. 20,000 చొప్పున వేతనం చెల్లిస్తారు.

డా. జి.ఎస్. గిరిధర్ డైరెక్టర్, RACE

ఎగ్జిక్యూటివ్ బాధ్యతలు

సాధారణంగా ఎగ్జిక్యూటివ్‌లుగా నియమితులయ్యే వారు కస్యూమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్ లేదా టెల్లర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్‌లుగా విధులు నిర్వహిస్తారు. కస్యూమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్‌లు చెక్ క్లియరెన్స్, ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ మొదలైన వ్యవహారాలు చూస్తారు. టెల్లర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్‌లు క్యాషియర్ నిర్వర్తించే టెల్లర్ కౌంటర్ బాధ్యతలు నిర్వహిస్తారు.

అభ్యర్థుల ఎంపిక

ఆన్‌లైన్ పరీక్ష ద్వారా అభ్యర్థులను పోస్టులకు ఎంపిక చేస్తారు. మొత్తం 150 మార్కులకు పరీక్ష జరుగుతుంది. మూడు సబ్జెక్టులు మాత్రమే ఉంటాయి. అవి రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్. రుణాత్మక మార్కులు ఉన్నాయి. గుర్తించే ప్రతి తప్పు సమాధానానికి నాలుగో వంతు మార్కులు తీసివేస్తారు.

పరీక్షా విధానం

సబ్జెక్ట	ప్రశ్నల సంఖ్య	మార్కులు	సమయం
రీజనింగ్	50	50	90 నిమిషాలు
ఇంగ్లిష్ లాంగ్వేజ్	50	50	
క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్	50	50	
మొత్తం	150	150	

పచ్చిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసి, వారికి మెడికల్ టెస్ట్ నిర్వహించి తద్వారా తుది ఎంపిక చేస్తారు.

పీవో పరీక్ష స్థాయిలో ప్రశ్నలు

ప్రశ్నలన్నీ బ్యాంక్ ప్రొబెషనరీ ఆఫీసర్ పరీక్ష స్థాయిలో ఉంటాయి.

రీజనింగ్: వీటిలో ప్రశ్నలు కోడింగ్-డీకోడింగ్, నంబర్, లెటర్ సిరీస్, బ్లడ్ రిలేషన్స్, డైరెక్షన్స్, సిలాజిజమ్, సీటింగ్ అరేంజ్‌మెంట్, ఇన్‌పుట్ - అవుట్‌పుట్, ఎలిజిబిలిటీ టెస్ట్, స్టేట్‌మెంట్ - అసంప్షన్స్, కంక్లూజన్స్, ఇన్‌ఫరెన్స్, కోర్సెస్ ఆఫ్ యాక్షన్ మొదలైన వాటి నుంచి ఉంటాయి.

క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్: సింప్లిఫికేషన్స్, అప్రాక్సిమేట్ వాల్యూస్, నంబర్ సిరీస్, క్వాడ్రాటిక్ ఈక్వేషన్స్, డేటా సఫిషియన్సీ, డేటా ఇంటర్‌ప్రిటేషన్, అరిథ్‌మెటిక్‌లోని వివిధ టాపిక్‌ల నుంచి ప్రశ్నలు ఉంటాయి. పర్ముటేషన్, కాంబినేషన్స్ ప్రాబబిలిటీ నుంచి కూడా ప్రశ్నలు వస్తాయి.

జనరల్ ఇంగ్లిష్: ఇందులో గ్రామర్, కాంప్రహెన్షన్, ఒకాబ్యులరీ నుంచి ప్రశ్నలు వస్తాయి. పారాజంబ్లింగ్, సెంటెన్స్ కంప్లిషన్, రీ-అరేంజ్‌మెంట్ ఆఫ్ సెంటెన్సెస్, ఫిల్‌ఇన్ ద బ్లాంక్స్, ఫైండింగ్ గ్రమేటికల్ ఎర్రర్స్, క్లోజ్ టెస్ట్ నుంచి ప్రశ్నలడుగుతారు.

చాలినంత సమయం

ఏప్రిల్ 28న నిర్వహించబోయే ఆన్‌లైన్ పరీక్షకు దాదాపు 3 నెలల సమయం ఉంది. రాతపరీక్షలో కేవలం మూడు సబ్జెక్టులే ఉన్నాయి. కాబట్టి, మొదటి సారిగా ఈ పరీక్షను రాసేవారు కూడా విజయం సాధించే అవకాశం ఉంటుంది. ఈ సమయం వారికి సరిపోతుంది. అయితే వారు ముందుగా ఈ సబ్జెక్టుల్లోని టాపిక్‌లపై అవగాహన ఏర్పరుచుకోవాలి. కాన్సెప్ట్‌ను అర్థం చేసుకొని వాటిపై ఉండే ప్రశ్నలను సాధించాలి. ఆయా టాపిక్‌లలో వివిధ స్థాయుల్లోని ప్రశ్నలను సాధన చేయాలి. వీటిపై అవగాహన వచ్చిన తర్వాత సమయాన్ని నిర్దేశించుకొని మోడల్ పేపర్లు ప్రాక్టీస్ చేయాలి. ఈ పరీక్షలో ప్రతి ప్రశ్నను సాధించడానికి సగటున 3 సెకన్లు మాత్రమే సమయం ఉంటుంది. ఇది దృష్టిలో ఉంచుకొని నిర్దిష్ట సమయంలో వీలైనన్ని ప్రశ్నలు సాధించగలిగేలా సాధన చేయాలి.